

# ఫ్లాష్‌బ్యాక్

రంగారావు

ఉయ్యూరు ప్రయాణం. చాల రోజుల తరువాత బస్సు ప్రయాణం. ప్రతి శనివారం ఉయ్యూరు నించి నా ఫ్రెండ్ డా. శివరాం విజయవాడ వస్తాడు. ఆదివారం అంతా సరదగా గడిపేసి సాయంత్రానికి ఉయ్యూరు వెళ్తుంటాడు.

బ్రహ్మచారులయితే ఈ విధానం సాధారణమేగానీ, పెళ్ళిళ్ళయి తండ్రులయ్యాక కూడా ఇదేరకంగా మా స్నేహం కొనసాగుతూందంటే గొప్ప విషయమేగా!

"ఏదే ఏదే నేనే విజయవాడ వస్తోంటే మాయావిడ నిజంగానే అనుమాన పడుతుంది గూడా! ఒక్కసారైనా నువ్వొచ్చి మాయావిడ ఆతిథ్యం స్వీకరించరా గాడిదా!" అంటూ వాడు గోల.

కాస్త రిలీఫ్‌గా ఉంటుందని బయలుదేరాను. బస్సులో నిండా మనుషులు, బస్టాండు బంగాళాదుంపల్లాగా. శని ఆదివారాల శలవలు కలిసొచ్చాయేమో అటువేపు వాళ్ళంతా స్వంత స్థలాలకు బయలుదేరారు.

ఇప్పుడెక్కడికి పోతుందో ఆడా మగా తేడా! తెలిసిన మగాళ్ళు ఇంటికొస్తే వంటింట్లోకి పరిగెత్తే ఆడాళ్ళు తోసుకుని తోసుకుని బస్సెక్కుతున్నారు. అలా చొరవగా లోపలికి రాలేని వాళ్ళ మీద వాళ్ళ మొగుళ్ళ విసుక్కుంటున్నారు.

చంకలో పిల్లలు – చేతుల్లో పిల్లలు, కొందరికి పొట్టల్లో పిల్లలు. అబ్బబ్బ ఈ ఆడవాళ్ళు పాపం అనిపించింది.

పదేళ్ళ నాడు కూడా ఇంత రద్దీ ఉండేది కాదు.

అంతమందిలోనూ నా దృష్టి ఒకతని మీద నిల్చిపోయింది. విజయవాడలో బస్సెక్కాడు. కంకిపాడుకి టిక్కెట్టు కొన్నాడు. చేతిలో ఓ పెట్టె చిన్నది, రేకుది పాతది. అపురూపంగా తెచ్చి సామాన్లు పెట్టుకునే రాక మీద పెట్టాడు.

అంతగా అతను నా దృష్టిలో పడడానికి కారణం బహుశా అతను నా ప్రక్కనే కూర్చోవడం వల్లనేమో! పైగా అతని తీరుకూడా ఆదోరకంగా వుంది. పంచె చొక్కాలో ముతక వేషంలో బొత్తిగా నాటుగావున్నా, మొహం మాత్రం నాజుగ్గా ఉంది. అలాంటి వాళ్ళు శారీరకంగా కూడా పనిచేసో, మరి ఆహార లోపాలవల్లో కరుగ్గా ఉంటారు. అతను అలా లేడు.

ఇంతటితో నా ఆలోచన ఆగిపోయింది.

మొక్కజొన్నపొత్తులు – వేరుశ్శెనగల – గుంటూరు జిల్లాకు విభిన్నంగా ఇక్కడ మరో రకం సంస్కృతి. చిన్న చిన్న తేడాలతో కనిపిస్తుంది. నా ఆలోచనలు ప్రాంతీయతలో క్షణ క్షణానికీ మారుతున్న ఈ సమాజం మీదకు పోయాయి.

బస్సు పరుగెత్తింది కంకిపాడు రానే వచ్చింది. నా ప్రక్క వతనెవ్వ డెల్లాడో ముందుకెళ్ళి తను పెట్టె పెట్టిన చోటు వెదుకుతున్నాడు. మొహంలో కంగారు. "నా పెట్టె! నా పెట్టె!" గొణుక్కుంటూ వెదుకుతున్నాడు. అతనికళ్ళల్లో దీనత్వం ఉన్నట్టుండి వచ్చేసింది. చేతులు వణుకుతున్నాయి.

అందరూ దిగిపోయారు. కండక్టరు, "దిగవయ్యా ఏంటింకా!" గదిమాడు.

"నా పెట్టె! నా పెట్టెండి!" ఈసారి గొంతు బిగ్గరగా వినిపించింది. "పెట్టా! ఏం పెట్టె!" ఒకటి రెండు గొంతులు.

అప్పటికే ఓవర్ లోడయిందని ఎవరినీ ఎక్కనివ్వడంలేదు. డ్రైవరు బస్సు స్టార్ట్ చెయ్యడానికి రెడీగా ఉన్నాడు.

"బాబూ నా పెట్టె. నా పెట్టె" అంటూ మొదలెట్టి గుండెలవిసేటట్టు ఏడవడం సాగించాడు.

# ఫ్లాష్ బ్యాక్

ఇతని కంగారు బస్సులో జనానికి అర్థమైపోయింది. బస్సుడు జనమూ లేచి నుంచుండిపోయారు.

అతను గుమ్మం దగ్గర కూచుని ఏడుస్తున్నాడు. క్రిందివాళ్ళు పైకిరాలేరు. పైవాళ్ళు క్రిందికి దిగలేరు.

"పాపం! పెట్టిపోయిందిట. అందులో ఏముందో." అని ఒకరూ,

"ఎక్కడ ఏక్కాడో" అని ఒకరూ రకరకాల వ్యాఖ్యానాలు, రకరకాల భావాలు. డ్రైవరూ కండక్టరూ కూడా అతనిదగ్గరకు చేరి అసలు విషయం రాబట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

అంతా గందరగోళంగా వుంది.

ఏమీ వినపడదు. నాకు మధ్య సీట్లలో ఉన్నానేమో అసలు కనిపించడంలేదు.

అతను అతి దారుణంగా ఏడుస్తున్నాడు. అతికష్టం మీద అర్థమైంది — అతను విజయవాడలో తన బంగారం అమ్మి ఆయిదొందల రూపాయలు తెచ్చుకుంటున్నాడు.

అతిగోలగా ఏడుస్తున్నాడు. అక్కణ్ణుంచి కదలడంలేదు. బస్సులో పిల్లల గోల, గాలి రాక. ఊపిరాడ్డంలేదు.

ఇంతలో ఒకాయన నల్లకళ్ళద్దాలూ అవీ బాగా దర్జాగా ఉన్నాడు.

నా వెనక సీట్లోంచి అందర్నీ తోసుకుంటూ ముందుకెళ్ళాడు. "ఏమిటయ్యా, ఇంతకి పోతే ఏంచెయ్యంమేమంతా?" గద్దించాడు. అంతా నిశ్శబ్దమైపోయింది ఒక్కసారిగా.

"బాబూ! నా పెళ్ళానికి పెద్దరోగం బాబూ! చిన్నం చితకా అమ్మి 500రు.లు తెచ్చుకున్నాను బాబూ, దానికాపరేషను సేయించాలని, ఇంక నా పెళ్ళాం సచ్చిపోద్ది. నా పిల్లలకి దిక్కులేదు." అతి దీనంగా ఏడుస్తున్నాడు.

అంత గట్టిగా గద్దించిన ఆ పెద్దమనిషి నీరుకారిపోయాడు ఇతని ఏడుపుకి.

"ఏంచేద్దాం! పాపం" ఓదార్పుగా ఓ మాట జనాంతికంగా అన్నాడు.

మళ్ళీ ఆయనే "పోనీ తలాకాస్త ఇస్తాం. వచ్చినంత మటుకు తీసుకో. మిగతాది నీ ఖర్మ పాపం, ఏంచేస్తాం మరి" అంటూ "ఏమండీ! అలాచేద్దాం, పాపం ఏడుస్తున్నాడు." అన్నాడు మళ్ళీ జనాంతికంగా.

అతని స్థితి అందర్నీ కదిలించింది.

"ఏడవకు మరి. తలాకాస్త ఇస్తాం" జేబులోంచి అయిదు రూపాయల నోటు తీసి ఇచ్చాడు.

టకటకా అందరూ కాస్తో కూస్తో ఇచ్చారు. చిల్లరడబ్బులుమాత్రం రాలలేదు. అన్నీ నోట్లే. భిక్షగా కాకుండా సహాయంగానే పరిగణించారు జనం. మరికాస్త పుణ్యంమీద ఆశవున్నవాళ్ళు 10 కాయితాలు కూడా ఇచ్చారు. మొత్తానికి రెండువందల చిల్లర వసూలైంది. మరి శిబి, బలి లాంటి వారు పుట్టిన దేశం కదా ఇది.

ఈ నల్లకళ్ళద్దాలు ప్రక్క బస్సులోకి కూడా తొంగిచూచి "పాపం! ఇతని డబ్బు పోయింది. భార్య జబ్బులో వుందట. నేమంతా తలా కాస్త ఇచ్చాం. మీరూ కొంచెం ఇవ్వండి." అని ఓ ఉచిత సలహా పారేశాడు.

అతను నెమ్మదిగా దిగిపోయాడు. దారి క్లియర్ అయింది. బస్సు సాగరింది.

అన్నట్టు నేనూ ఓ అయిదు రూపాయిలిచ్చాను.

నా ఉయ్యూరు ప్రయాణంలో తీసుకోకుండా పుణ్యం సంపాయించుకున్న తృప్తి మిగిలింది.

వాల్రోజులు హాయిగా గడిపేసి, వియ్యంకుడిలాగ మహాదర్జాగా బయల్దేరాను విజయవాడకు.

మళ్ళీ పిల్లా, పీచూ, యిల్లూ, ఆఫీసూ, భార్యా, మార్కెట్టూ తయారు.

వాల్రోజులు రెస్టుకి ప్రతిఫలంగా మా ఆవిడమర్నాడు "సొమ్మొకడది సోకొకడిది" సినిమా ప్రపోజల్ పెట్టింది.

ఏం చేస్తాం మరి, కమల్‌హాసన్ వేవ్‌లో ఉన్నారు జనం.

నాముందేకమల్‌హాసన్‌ని–విన్నగాకముందే విసిపోొచ్చినవాణ్ణి–తల్చుకునివోరూరిందు కుంటుంటే వోర్చుకుని–సహించి సినిమాకు బయల్దేరాను.

"హౌస్‌ఫుల్" బోర్డు. మా యావిడ సణుగుడు.

రిక్షా ఖర్చులతో సహా లెక్కేస్తే — మళ్ళీ యీ సినిమాకి రావాలంటే తడిసి మున్పందుం అవుతుంది. బ్లాకే సుఖ

## ఉత్తరాలు : పాఠకులకు మనవి

- ★ ఉత్తరాలు క్లుప్తంగా తెలుగులో వ్రాసి చివర స్పష్టంగా తమ పేరు చిరునామా వ్రాయాలి.
- ★ సంతకాలు పెడితే పేరు అర్థం కాదు కనుక దాని క్రింద పూర్తి పేరు కూడా వ్రాయాలి.
- ★ ఉత్తరాలు తిప్పి పంపమంటూ కొందరు తపాలా బిళ్ళలు పంపుతున్నారు. ఉత్తరాలు తిప్పి పంపడం సాధ్యం కాదు.
- ★ వచ్చిన అన్ని ఉత్తరాలు వేయడం ఎప్పుడూ సాధ్యం కాదు. కొన్నింటిని సంక్షిప్తం చేసి వేయవలసి ఉంటుంది. కూడా. ఏ ఉత్తరమైనా వ్రాసేవారి చిరునామాలో కూడా ఉండటం అవసరం. — సం.


వధువు కావలెను

కేంద్రప్రభుత్వంలో (ప్రస్తుతం ఢిల్లీలో) ఇన్స్పెక్టర్‌గా ఉద్యోగం, నెలకు రు. 2000 రాబడిగల అందమైన 28 సం॥ క్షత్రియ వరునకు డిగ్రీకలిగిన 22 సం॥ మీరని అందమైన వధువు కావలెను. ఫోటోతో పూర్తి వివరాలు వ్రాయండి.

కె. కె. రాజు, 10-2-138,
ఉరవకొండ, అనంతపురం(జిల్లా)

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!

అనుకునేంతలో "మూడురూపాయలు — అయిదు రూపాయలు" "మూడు రూపాయలు-ఐదు రూపాయలు" అరిగిపోయిన రికార్డులా నా చెవిదగ్గర.

తల తిప్పి చూశాను నోరు కదప కుండా నా పక్కనే ఉన్నారు. మా 'యావిడ గుడ్లురిమ చేస్తోంది ఇంకా ఏమిటాలస్యం అన్నట్టు.



జీవిత బీమా (బొంబాయి) చైర్మన్ శ్రీ జె. ముఖర్జీ ఇటీవల విజయవాడలో చైర్మన్ క్లబ్ సభ్యుడైన శ్రీ యు. మధుసూదనరావుకు బంగారు పతకాన్ని బహూకరించారు.

# ఫ్లాష్ బ్యాక్

ఆటోమాటిక్‌గా చేతులు జేబులోకి వెళ్లిపోయాయి. టిక్కెట్టు నా చేతిలోకి పదిరూపాయల నోటు వాళ్ల చేతుల్లోకి.

"ఏమయ్యా! నిజమైన టికెట్లేనా?" అన్నాను.

"అలా మోసం చెయ్యంసార్. కావాలంటే అమ్మగారిక్కడేఉంచి మీరు సీట్లు చూసుకు రండి." అన్నారు సత్యహరిశ్చంద్రుడి స్టైల్లో.

వాళ్ల మొహాలు...ఎక్కడో... ఎప్పుడో...

"పదండి" ఒక్క ఉరుము ఉరిమింది.

గుడ్డతెర ఎత్తక ముందు హాల్లోకి వెళ్లి శుభంపలికి గుడ్డతెర సాంతం దిగకగానీ బయటికి రాదు మా శ్రీమతి.

కమల్ హాసన్ తెగ నవ్విస్తున్నాడు.

బ్లాకు టికెట్లమ్మిన వాళ్ల మొహాలు పదేపదే గుర్తొస్తున్నాయి.

సినిమాలో మా మోసం ఉందిగానీ దాన్ని జోక్‌గా మలచిన దర్శకుడి ప్రతిభను మెచ్చుకోవచ్చు.



రాజాలక్ష్మీ ఫౌండేషన్ తరఫున 10 వేల రూపాయల సాహిత్య నగదు బహుమతిని ఏర్పాటు చేసి, నవంబర్ 10న దానిని "శ్రీ శ్రీ"కి బహూకరణ చేసిన శ్రీ పి. వి. రమణయ్య రాజా.

సినిమా—మధ్యలో వాళ్ళ మొహాలు.

ఈ ఆలోచనల గోల పడలేక కావాలని ఫుల్ స్టాపు పెట్టాను. సినిమా అయిపోయింది.

రిక్షా ఎక్కుతున్నాం.

ఇందాక బ్లాక్ టిక్కెట్లమ్మిన వాళ్ళు. ఒకడి చేతిలో టికెట్లు, మరొకాడు "టికెట్లయిపోయాయి సార్. మూడు రూపాయల టికెట్లు ఆరు రూపాయలకైతే దొరుకుతున్నాయి" అంటున్నాడు. అక్కడే కొంచెం దూరంలో నిలబడి.

తరలిన నా ఉయ్యూరు ప్రయాణం, జబ్బు పెళ్ళాం మొగుడు, డబ్బు పోగొట్టుకోవడం, ఆ నాజూకు మొహం, అతని ఏడుపు, పళ్ళ కళ్ళద్దాలు—అతని దీనస్థితి ఇవన్నీ సినిమా ఫ్లాష్ బ్యాక్‌లా నా బుర్రలో ఒక్కసారి గిర్రున తిరిగాయి.

మళ్ళీ వాళ్ళవంక చూశాను.

సందేహం లేదు. ఫ్లాష్ బ్యాక్ ఫ్లాష్‌బ్యాకే.




MCA-NR-60TEL



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna